www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ , అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

మంగళవారం 01-09 - 2026
సంపుటి : 2 సంచిక : 125
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 06
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com

## అమెరికాతోఉద్రిక్తతలు

# భారత్ సాయం కోరిన ఇరాన్ అధ్యక్షుడు...

*ప్రధాని మోదీతో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రత్యేక భేటీ*
*ఉద్రిక్తతలు తగ్గించడానికి భారత్ తన పలుకుబడిని ఉపయోగించాలని విజ్ఞప్తి*
*శాంతి స్థాపనకు కృషిని ముమ్మరం చేయాలని నేతల నిర్ణయం*
*కష్టకాలంలో అండగా నిలిచినందుకు భారత్కు ఇరాన్ ధన్యవాదాలు*



అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తున్న ఇరాన్-అమెరికా వివాదం పరిష్కారానికి భారత్ చొరవ చూపాలని ఇరాన్ నాయకత్వం అభ్యర్థించింది. కిర్గిజిస్థాన్ వేదికగా జరుగుతున్న షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు పి.జెష్కియాన్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సోమవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్ తనకున్న దౌత్యపరమైన సంబంధాలను ఉపయోగించాలని ఆయన మోదీని కోరారు.

2వ పేజీలో...

## ముసారాంబాగ్ హై లెవల్ బ్రిడ్జ్

# ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్31:** హైదరాబాద్ మూసీ నదిపై అంబర్పేట నుంచి దిల్సుఖ్నగర్ మార్గంలో కొత్తగా నిర్మించిన ముసారాంబాగ్ హై లెవల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ప్రజాప్రతినిధులతో కలిసి బ్రిడ్జిని పరిశీలించారు. బ్రిడ్జికి సంబంధించి అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు. 400 మీటర్ల పొడవైన ముసారాంబాగ్ బ్రిడ్జిని రూ. 52 కోట్లతో నిర్మించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వీ హనుమంత రావు , ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ , అసదుద్దీన్ ఓవైసీ , శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ , మల్రెడ్డి రంగారెడ్డి , శ్రీగణేష్ గా నవీన్ యాదవ్ తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలపై కాంగ్రెస్పై రాంచందర్రావు విమర్శలు

**హైదరాబాద్ సెప్టెంబరు 31:** తెలంగాణలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలతో డిగ్రీ కాలేజీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని బీజేపీ నేత ఎన్. రాంచందర్రావు అన్నారు. ఏళ్లుగా బకాయిలు పేరుకుపోవడంతో కాలేజీలు సిబ్బంది జీతాలు, రోజువారీ ఖర్చులు భరించలేకపోతున్నాయని తెలిపారు. బకాయిలను వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




# శివారులోని గల్లీగల్లీలో రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తాం

**అభివృద్ధి లో కరీంనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం**
**కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తెస్తున్నా**
**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్సెప్టెంబరు 31:** కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం ఏడేళ్లలో రూ.22 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడిమేయర్, డిప్యూటీ మేయర్ తో కలిసి 45వ డివిజన్ లో రూ.70 లక్షల యూఐడీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనకరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివారు ప్రాంతాల్లో గల్లీగల్లీలోనూ నూతనంగా రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నందున కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో మోడల్ రోడ్లు, స్కై వాక్, జంక్షన్ల అభివృద్ధి, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, వాటర్ డ్రెయిన్స్ నిర్మాణం వంటి వాటితోతోపాటు అభివృద్ధిలో

2వ పేజీలో...

## అమెరికా-కెనడా మధ్య

# వాణిజ్య యుద్ధం

**కెనడా దారుణమైన దుర్వినియోగదారు**
**కెనడాలో ఉన్నకంపెనీలన్నీఅమెరికాకు వచ్చేయాలి**
**ట్రూత్లో ట్రంప్ వరుస పోస్టులు**



**వాషింగ్టన్,ఆగస్ట్ 31:** అమెరికా-కెనడా మధ్య వాణిజ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్య లకు కెనడా ప్రధాని మార్క్ కార్నీ సహా ఇతర నేతలు గట్టిగా బదులు ఇస్తుండటంతో రెండు దేశాలు సంబంధాలు దిగజారుతున్నాయి.ఈ క్రమంలోనే ట్రంప్ మరోసారి ఆ దేశం పై విరుచుకుపడ్డారు. తమకు కెనడా నుంచి ఏమీ వద్దని పేర్కొన్న ఆయన తమ సుంకాలను

2వ పేజీలో...

## కళాశాల హాస్టల్స్ కు శంకుస్థాపన



**హుస్నాబాద్ సెప్టెంబరు 31:** హుస్నాబాద్ ఉమ్మాపూర్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల బాలుర ,బాలికల హాస్టల్స్ నూతన భవనాలకుమంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసారు. ఒక్కో హాస్టల్ కి 7.28 కోట్ల రూపాయల చొప్పున మొత్తం14.56 కోట్ల రూపాయల వ్యయంతో హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ బాలుర, బాలికల హాస్టల్కిశంకుస్థాపన జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వీసీ ఉమేష్ కుమార్ , రిజిస్ట్రార్ , ప్రిన్సిపల్ , క్లన్సిలర్ లు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,సర్పంచ్ లుతదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డిపై వేటు తప్పదా



2వ పేజీలో...

**హైదరాబాద్, ఆగస్టు 31:** ఈ ఏడాది మార్చిలో అసెంబ్లీలో జరిగిన గొడవ ఎమ్మెల్యే కౌశిక్రెడ్డి సీటుపై చర్చకు దారితీస్తోంది. కడియం శ్రీహరితో వాగ్వాదం, అనుచిత సైగలు చేశారన్న ఆరోపణలతో స్పీకర్ ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేశారు. ఎథిక్స్ కమిటీ లేకుండానే..కౌశిక్రెడ్డి అంశాన్ని ఎథిక్స్ కమిటీకి ఫార్వర్డ్ చేయడమేంటంటూ బీఆర్ఎస్ క్వశ్చన్ చేస్తూ వచ్చింది. ఎథిక్స్ కమిటీ కౌశిక్రెడ్డి నుంచి వివరణ

# కేబినెట్ లోకి మహేష్ గౌడ్...



2వ పేజీలో...

**హైదరాబాద్, ఆగస్టు 31:** మంత్రి కొండా సురేఖకు సంబంధించిన అంశంపై ఏఐసీసీ పెద్దలతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 3న ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో ప్రధానంగా సురేఖను క్యాబినెట్ నుంచి తొలగించడం, మంత్రివర్గంలో విస్తృత మార్పులు చేయడం కోసం కావచ్చని కాంగ్రెస్ వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే క్రమశిక్షణా కమిటీ నివేదిక.. ఏఐసీసీకి అందడంతో సెప్టెంబరు 3న జరిగే సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుంటారనే ప్రచారం కూడా జరుగుతోంది. అలాగే, టీపీసీసీ చీఫ్కు మంత్రి పదవి ఇస్తారనే ఊహాగానాలు జోరందుకున్నాయి.తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీలో రాజకీయం మరింత వేడెక్కింది. ఓవైపు మంత్రి కొండా సురేఖ వ్యవహారం అధిష్ఠానం వద్దకు చేరడం, అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో క్యాబినెట్ విస్తరణ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో సెప్టెంబర్ 3న ముఖ్యమంత్రి

## తెలంగాణ కోసం కష్టపడ్డ తననే

# గెంటేశారు...

*శకుని పాత్ర పోషించిన వేముల ప్రశాంతరెడ్డి*
*జీవితంలోల ఎవరిని క్షమించినా ప్రశాంతన్న క్షమించను*
*కాంగ్రెస్ అధికారంలోకి రాగేనే కాంగ్రెస్లో చేరే ప్రయత్నం*
*నాలుగేళ్లు ఇడి, సిబిఐ కేసులుతో జైలులో పెట్టారు*
*నిప్పులా తిరిగి వచ్చానని భావోద్వేగానికి గురి*
*నిజామాబాద్ పాంచజన్య సభలో కవిత విమర్శలు*



**నిజామాబాద్, ఆగస్ట్ 31:** తెలంగాణ కోసం కష్టపడ్డ తనను అన్యాయంగా బయటకు గెంటేశారని, ఎంతో కష్టపడి పార్టీ అధికారంలోకి వచ్చేలా చేసిన సొంత పార్టీలోనే నాకు స్థానం లేకుండా పోయిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తాను ఏ తప్పూ చేయకున్నా తిహార్ జైలులో పెట్టారని అన్నారు. తండ్రిని బిడ్డను వేరుచేయడంలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిదే మొదటి పాత్ర అని ఆమె దుయ్యబట్టారు. ఆయన శకుని పాత్ర పోషించినట్లు ఆరోపించారు. నిజామాబాద్లో నిర్వహించిన పాంచజన్య సభలో కవిత మాట్లాడుతూ కంటతడి పెట్టారు. హరీశ్రావునో, సంతోషావునో క్షమిస్తానేమో గానీ, ప్రశాంత్రెడ్డిని మాత్రం క్షమించను. ఆయనకు నా ఉసురు తగులుతుంది. ప్రశాంత్రెడ్డిని కేసీఆర్ కుమారుడిలా చూసుకుంటే

2వ పేజీలో...

# యూత్ కాంగ్రెస్ నేతల దాడి హేయం

**బిజెపి కార్యాలయం రక్షణపై పోలీసుల నిర్లక్ష్యం**
**మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్**



2వ పేజీలో...

**హైదరాబాద్, ఆగస్ట్ 31:** హైదరాబాద్ లోని బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యాలయం వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, ఆ పార్టీ కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ పనిచేస్తోందా అని నిలదీశారు. పట్టపగలు బీజేపీ ఆఫీస్పై దాడి చేస్తుంటే పోలీసులు తమాషా చూస్తున్నారాఅని ధ్వజమెత్తారు. కాంగ్రెస్కు తొత్తులుగా పోలీసులు పనిచేస్తున్నారా? అని బండి సంజయ్ మండిపడ్డారు. భాగ్యనగరం నడిబొడ్డున ఉన్న జాతీయ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి రక్షణ కల్పించే బాధ్యత మీకు లేదా అని ప్రశ్నల వర్షం కురిపించారు.

# ప్రశ్నార్థకంగా ఆడబిడ్డల భద్రత

**తుక్కుగూడ ఘటనే ఇందుకు నిదర్శనం**
**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**



2వ పేజీలో...

**హైదరాబాద్, ఆగస్ట్ 31:** తెలంగాణలో ఆడబిడ్డల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. తుక్కుగూడలో నర్స్ హత్య ఘటనపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆస్తులకే కాదని.. ప్రజల ప్రాణాలకు కూడా భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. గురుకులంలో చదివి, పేదరికాన్ని జయించి నర్సుగా సేవలందిస్తున్న ఆడబిడ్డ దారుణహత్యకు గురికావడం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. హోం శాఖను కూడా నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి..

# శివారులోని గల్లీగల్లీలో రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తాం

మొదటిపేజీ తరువాయి...



కరీంనగర్ ను తెలుగు రాష్ట్రాల్లోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దబోతున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ఏడేళ్లలో రూ.22 వేల కోట్లకుపైగా నిధులను ఖర్చు చేసినట్లు వివరించారు. ఈరోజు ఉదయం కరీంనగర్ లోని 45వ డివిజన్ మంకమ్మతోట ఎమ్మెల్సీ గోపాల్ రావు బిల్డింగ్ సమీపంలో రూ.70 లక్షల యూఐడీఎఫ్ నిధుల అంచనా వ్యయంతో డ్రైయిన్ పైప్ లైన్, సీసీ రోడ్డు పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిసనర్ ప్రఫుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్లు, పలువురు బీజేపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.

# అమెరికా-కెనడా మధ్య వాణిజ్య యుద్ధం

మొదటిపేజీ తరువాయి...

తప్పించుకునేందుకు అక్కడి కంపెనీలన్నీ అమెరికాకు తరలివచ్చేయాలని సూచించారు. ఆ దేశం దారుణమైన దుర్వినియోగదారు అని మండిపడ్డారు. ఈ మేరకు ట్రూత్లో వరుస పోస్టులు పెట్టారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో నేను పోటీ చేస్తున్నానని ప్రకటించిన సమయంలోనే డెట్రాయిట్లోని కీలక ఫ్యాక్టరీని మూసివేయడానికి ఫోర్డ్ సిద్ధమైంది. ఎన్నికల్లో నేను ఆధిక్యంలోకి రావడంతో ఏం జరుగుతుందో చూద్దామని ఆ సంస్థ వేచి చూసింది. ఇప్పుడు నిరంతరాయంగా నడుస్తూ.. భారీగా లాభాలను ఆర్జిస్తోంది. జనరల్ మోటార్స్, ఇతర సంస్థల విషయంలో ఇలాంటి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. సుంకాల వల్లే ఇదంతా జరిగింది. మనకు కెనడియన్ కార్లు పరికరాలు సహా ఏమీ వద్దు. కెనడాతో వాణిజ్యంలో అమెరికా ఏటా 60 బిలియన్ డాలర్లకు పైగా నష్టపోతోంది. దశాబ్దాలుగా ఈ దోపిడీ జరుగుతోంది. ఏనాడో మననుంచి లాగేసుకున్న వ్యాపారాలన్నీ సుంకాలను తప్పించుకోవడానికి ఇప్పుడు అమెరికాకు బారులు తీరుతున్నాయి. కెనడా పట్ల కఠిన వైఖరిని అవలంబించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని ట్రంప్ విమర్శలు చేశారు. అమెరికా-కెనడా మధ్య వాణిజ్య ఒప్పందం చివరి నిమిషంలో రద్దయింది. అమెరికా ఇప్పటికే 50 శాతం సుంకాలతో విరుచుకుపడగా.. కెనడా సైతం అగ్రరాజ్యంపై తాజాగా ప్రతీకార సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. కెనడియన్ కార్లు, ట్రక్కులు, ఆటోమోటివ్ విడిభాగాలు, ఉక్కు దిగుమతులపై ట్రంప్ 50శాతం టారిఫ్ లు విధించారు.

# కౌశిక్ రెడ్డిపై వేటు తప్పదా

మొదటిపేజీ తరువాయి...

తీసుకుంటుందా. మందలింపుతో సరిపెడుతుందా లేక కఠిన చర్యలకు సిఫారసు చేస్తుందా. అన్నది ఉత్కంఠగా మారింది. అయితే ఎథిక్స్ కమిటీ విచారణ జరిపి సిఫారసు చేయడం ఒక దశ. దానిపై స్పీకర్, సభ నిర్ణయం తీసుకోవడమనేది సెకండ్ ఎపిసోడ్. కాబట్టి ఇప్పుడే కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యే పదవి ఉంటుందో. ఊడుతుందో.చెప్పలేం. కానీ.. వేటు పడితే ఏంటన్న చర్చ మాత్రం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది.ఒకవేళ వేటు వేసే సిచ్యువేషన్ ఉంటే..కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చినా..లేదా ఏదైనా చట్టపరమైన ప్రక్రియ ద్వారా హుజూరాబాద్ స్థానం ఖాళీ అయినా..అక్కడ మరోసారి ఉప ఎన్నిక తప్పదన్నదే ఇప్పుడు ఇంట్రస్టింగ్ పాయింట్. బీఆర్ఎస్ హయాంలో అక్కడ ఉప ఎన్నిక జరిగింది. ఇప్పుడు మరోసారి బైపోల్ వస్తే మాత్రం.. బీఆర్ఎస్, కాంగ్రెస్ బలాబలాల పరీక్షగా మారే అవకాశం ఉంది. అయితే కాంగ్రెస్ ఎథిక్స్ అస్త్రంపై బీఆర్ఎస్ ఎదురుదాడి మొదలుపెట్టింది.కాంగ్రెస్ అంతర్గత పోరు నుంచి జనం దృష్టిని మరల్చేందుకే కౌశిక్‌రెడ్డి ఇష్యూను మరోసారి తెరపైకి తెచ్చారంటున్నారు బీఆర్ఎస్. రాష్ట్రంలో ఇన్ని సమస్యలు ఉండగా..ఓ వైపు అధికార పార్టీ మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్..ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి వ్యాఖ్యల దుమారం నడుస్తుంటే..కౌశిక్‌రెడ్డి అంశంపై ఎథిక్స్ కమిటీ భేటీ కావడం పక్కా అటెన్షన్ డైవర్షన్ గేమే అంటోంది కారు పార్టీ. అంతేకాదు సీఎం సహా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు చేసిన వ్యాఖ్యలు, ప్రవర్తనను కూడా కమిటీ ముందు ప్రస్తావిస్తామంటోంది బీఆర్ఎస్. కౌశిక్‌రెడ్డి వ్యవహారాన్ని బీఆర్ఎస్ కేవలం ఒక ఎమ్మెల్యే కేసుగా కాకుండా..రాజకీయ అంశంగా మార్చే ప్రయత్నం చేస్తోందన్న చర్చ సాగుతోంది.ఒకవేళ కౌశిక్‌రెడ్డిపై వేటు పడి..హుజూరాబాద్ ఉపఎన్నిక వస్తే..కాంగ్రెస్‌కు అగ్నిపరీక్షగా మారనుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజల తీర్పుగా బీఆర్ఎస్ ప్రచారం చేసే అవకాశం ఉంటుంది. మరోవైపు బీఆర్ఎస్‌కు కూడా తమ రాజకీయ బలం ఎంతో చూపించుకునే వేదికగా మారొచ్చు. ఎథిక్స్ కమిటీ దగ్గర మొదలైన వ్యవహారం..చివరికి హుజూరాబాద్ ఎన్నికల బరిలోకి వెళ్తుందా. లేక అసెంబ్లీ హాల్ లోపలే సమసిపోతుందా అనేది సస్పెన్స్‌గా మారింది.అసెంబ్లీలో కౌశిక్‌రెడ్డి దూకుడు. ప్రభుత్వంపై వరుస విమర్శలు..వివాదాస్పద వ్యాఖ్యలు..సస్పెన్షన్లతో ఆయన ఇప్పటికే పేరు పలుసార్లు వార్తల్లోకి నిలిచారు. చర్యలు లేకపోతే..ఈ ఎపిసోడ్ అక్కడితో ముగిసినట్టే.స్ట్రిక్ట్ యాక్షన్‌కు ఎథిక్స్ కమిటీ సిఫారసు చేస్తే మాత్రం..కొత్త పొలిటికల్ ఫైట్ మొదలయ్యే ఛాన్స్ ఉంది. వేటు వేస్తే ఎమ్మెల్యే పదవిపై ప్రభావం చూపే పరిస్థితి వస్తే..హుజూరాబాద్‌లో ఉపఎన్నిక రావొచ్చు. అప్పుడు హుజురాబాద్ మళ్లీ తెలంగాణ రాజకీయాల హాట్ టాపిక్‌గా మారుతుందా.బీఆర్ఎస్ మళ్లీ ఆ సీటును నిలబెట్టుకుంటుందా. కాంగ్రెస్ గులాబీ కోటలో పాగా వేస్తోందా. ఎథిక్స్ కమిటీ విచారణతో కౌశిక్‌రెడ్డి ఎపిసోడ్ ఏ మలుపు తిరుగుతుందోనన్నది సస్పెన్స్‌గా మారింది.

# యూత్ కాంగ్రెస్ నేతల దాడి హేయం

మొదటిపేజీ తరువాయి...



యూత్ కాంగ్రెస్ నేతలు ఆరాచకం సృష్టిస్తోంటే అక్కడ పోలీసులెందుకు లేరు? అని నిలదీశారు. పోలీసుల వైఫల్యానికి మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. తమ సహనాన్ని చేతగానితనంగా భావిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. ఖబడ్దార్ కాంగ్రెస్ నేతల్లారా.... తాము తలుచుకుంటే బయట తిరగలేరని బండి సంజయ్ హెచ్చరించారు. ఈ ఘటనకు కారణమైన వారిని అరెస్ట్ చేసి చట్టం ముందు సాయంత్రంలోపు నిలబెట్టాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ నేతల చర్యకు మించి ప్రతి చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. బీజేవైఎం కార్యకర్తలు తలుచుకుంటే యూత్ కాంగ్రెస్ నేతలు బయట తిరగలేరని మందలించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ నాయకత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ కార్యాలయాలను బీజేపీ శ్రేణులు దిగ్బంధిస్తారని హెచ్చరించారు. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ నేతలు బీజేపీ ఆఫీస్పై చేసిన దాడి పై తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులకు కేంద్రమంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి ఆరా తీశారు. బీజేపీ ఆఫీస్ వద్ద ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం చేసి, కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ఒర్ అయ్యారు. పట్టపగలు బీజేపీ ఆఫీస్పై దాడి చేస్తుంటే ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులను వివరణ కోరారు. తక్షణమే ఈ ఘటనకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# ప్రశ్నార్థకంగా ఆడబిడ్డల భద్రత

మొదటిపేజీ తరువాయి...

రాష్ట్రంలో పరిస్థితులు ఇంత దారుణంగా మారుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే ప్రభుత్వం మేల్కొంటుందని హరీశ్ ప్రశ్నించారు. 'మహి ళలకు భద్రత కల్పించలేని మీకు హోం శాఖ నిర్వహించే నైతిక హక్కు ఉందా? ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, నిందితుడికి వెంటనే శిక్ష పడేలా చేయాలి. రాష్ట్రంలో దిగజారుతున్న మహిళల భద్రతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని : పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అంటూ ఎక్స్లో హరీశ్రవు పోస్ట్ చేశారు.



# కేబినెట్ లోకి మహేష్ గౌడ్...

రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీ వెళ్తున్నారని.. అధిష్టాం నుంచి వారికి పిలుపు వచ్చినట్టు కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. విదేశీ పర్యటనలో ఉన్న ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి కేసీ వేణుగోపాల్ సెప్టెంబర్ 1న ఢిల్లీకి తిరిగి రానున్నారని, అనంతరం తెలంగాణ వ్యవహారాలపై దృష్టి సారించనున్నారని సమాచారం. ఢిల్లీలో సెప్టెంబర్ 3న జరగనున్న చర్చల్లో కొండా సురేఖ వ్యవహారంతోపాటు క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణపై కూడా కీలక నిర్ణయం తీసుకుంటారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి కొండా సురేఖ వివాదానికి సంబంధించి ఇప్పటికే క్రమశిక్షణ కమిటీ నివేదిక ఏఐసీసీకి చేరింది. దీనిపై హైకమాండ్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ, సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షులను ఢిల్లీకి రప్పించడం సురేఖపై చర్యలు తీసుకోవడానికేనా? లేక మొత్తంగా క్యాబినెట్‌లో మార్పులు, చేర్పులు, పార్టీ వ్యవహారాలపై సమగ్ర చర్చ కోసమా? అన్న చర్చ జరుగుతోంది.ఒకవేళ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తే ఆ స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలన్నది కూడా చర్చకు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. పునర్వ్యవస్థీకరణలో భాగంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌ను క్యాబినెట్‌లోకి తీసుకోవాలన్న ప్రతిపాదనలు ముందు నుంచే ఉన్నాయి. కానీ, ఆయనకు మంత్రి పదవి ఇస్తే.. పీసీసీ అధ్యక్షుడిగా ఎవరికి అవకాశం ఇస్తారే అనే చర్చ కూడా పార్టీ వర్గాల్లో జరుగుతోంది. పీసీసీ అధ్యక్ష పదవి ఎస్టీ, బీసీల్లో ఒకరికి దక్కవచ్చని.. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. అంతేకాదు, ఇంకో మంత్రికి కూడా ఉద్వాసన ఉంటుందని, ఆ స్థానంలో మరొకరిని తీసుకుంటారనే ప్రచారం కూడా ఉంది. ఇదే సమయంలో శాఖలను కూడా మార్చుతారని సమాచారం.

మాకో పదవి అంటున్న మరింత మంది.ఎన్నికలకు ముందు జూపల్లి కృష్ణారావు.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వంటి వారు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. వారికి ఆర్థిక బలం ఉంది కాబట్టి ఎన్నికల్లో గెలిచారు. అలా ఎన్నికల్లో గెలిచిన కొత్తవారు ఈసారి కాంగ్రెస్ పార్టీలో చాలామంది ఉన్నారు. కానీ వారందరినీ పక్కనపెట్టి కృష్ణారావుకు.. శ్రీనివాసరెడ్డికి మంత్రి పదవులు దక్కాయి. శ్రీనివాసరెడ్డి చేతిలో అత్యంత కీలకమైన రెవెన్యూ.. సమాచార పౌర సంబంధాల శాఖ ఉంది. కృష్ణారావు చేతిలో ఎక్సైజ్ శాఖ ఉంది. పార్టీలు మారి వచ్చిన వారికి టికెట్ ఇవ్వడమే కాకుండా.. చివరికి మంత్రి పదవులు కూడా ఇచ్చారు కొద్దిరోజులుగా కాంగ్రెస్ పార్టీలో కొంతమంది ఎమ్మెల్యేలు అంతర్గతంగా చేస్తున్న ఆరోపణలు. ఇందులో నిజం లేకపోలేదు. కాకపోతే పార్టీ భారాన్ని మొత్తం భుజాన వేసుకొని నడిపించడం అంత ఈజీ కాదు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లోకి వచ్చిన తర్వాతనే పార్టీ దూకుడు పెరిగింది. వేగం పెరిగింది. ఆయన పిసిసి

మొదటిపేజీ తరువాయి...

అధ్యక్షుడు అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. కెసిఆర్ కొట్టిన దెబ్బలకు ఇంకొక పార్టీ అయితే లేచేది కాదు. కానీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో జవసత్వాలు నింపి ఏకంగా పోటీలో నిలపాడు. అంతేకాదు కెసిఆర్ కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీ నే అని నిరూపించాడు. బిజెపి గులాబీ పార్టీతో కలుస్తుంది అని ప్రచారం జరుగుతున్న వేళ.. ఎన్నికలను తనకు అనుకూలంగా మార్చుకొని.. విజయం సాధించేలా చేశాడు రేవంత్ రెడ్డి.అధికారంలోకి వచ్చిన తర్వాత చాలామంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరు మారింది. ముఖ్యంగా రేవంత్ రెడ్డికి దక్కుతున్న గౌరవాన్ని చూసి చాలామంది అసూయ పడుతున్నారు. ఈ క్రమంలోనే తమకు మంత్రి పదవులు కావాలని డిమాండ్ చేస్తున్నారు. సహజంగానే కాంగ్రెస్ పార్టీలో అంతర్గత తగాదాలు ఎక్కువగా ఉంటాయి. ఆ పార్టీలో వ్యక్తిగత ప్రజాస్వామ్యం కూడా అధికంగా ఉంటుంది. అందువల్లే నిత్యం పదవుల కోసం కొట్లాటలు జరుగుతూనే ఉంటాయి. కాంగ్రెస్ పార్టీలో ఇది కొత్తది కాకపోయినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇది ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి.. భారతీయ జనతా పార్టీకి ఆయుధంగా మారింది. రేవంత్ రెడ్డి బలమైన నాయకుడు కావడంతో.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న అసమ్మతిని ఎగదోసి రేవంత్ రెడ్డిని బలహీనపరిచే కుట్రలు జరుగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. అనిరుద్ రెడ్డి.. అద్దంకి దయాకర్.. ఇంకా కొంతమంది నాయకులు మంత్రి పదవుల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేశారు. అనేక రకాలుగా లాబీయింగ్ చేపట్టారు. చివరికి కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి సొంతంగా పార్టీ పెట్టుకున్నారు. ఇంకా చాలామంది నాయకులు.. పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రయత్నాలలో భాగంగా రేవంత్ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ కోరుకున్నట్టుగానే రేవంత్ రెడ్డి మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. అయితే ఇది ఆ నాయకులకు ఏమాత్రం లాభం చేకూర్చకపోగా.. కాంగ్రెస్ పార్టీ మరింత బలహీనం కావడానికి కారణమవుతోంది. ఒకవేళ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడున్న పరిస్థితుల్లో బలహీనమైపోతే.. ఇక జన్మలో తెలంగాణలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కాకముందే కొంతమంది ఎమ్మెల్యేలు పక్క చూపులు చూడటం ఆందోళన కలిగిస్తోంది. అయితే ఆ ఎమ్మెల్యేలతో రేవంత్ రెడ్డి మాట్లాడకపోవడమే ఇంతటి పరిస్థితికి కారణమైందని విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా మించుకుపోయింది లేదని.. ఎందుకైనా మంచిది రేవంత్ రెడ్డి వాళ్లతో మాట్లాడి.. సమస్యలు పరిష్కరిస్తేనే కాంగ్రెస్ పార్టీ ఈ ముసలం నుంచి బయటపడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

# తెలంగాణ కోసం కష్టపడ్డ తననే గెంటేశారు...

మొదటిపేజీ తరువాయి

ఆయన మా మధ్య చిచ్చుపెట్టారు. కేసీఆర్ ప్రభుత్వం దిగిన రెండో రోజే ఆయన కాంగ్రెస్ పార్టీతో మాట్లాడారు. ఆ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. నెల రోజులు అమెరికాలో ఉండి వేం నరేందర్రెడ్డితో సంప్రదింపులు చేశారని ఆరోపించారు. ప్రశాంత్రెడ్డికి ప్రజా జీవితం లేదు. ఆయన బాల్కొండ నుంచి పారిపోవాలి. ప్రశాంత్ రెడ్డి వైఖరి పులిని చూసి నక్క వాతపెట్టుకున్నట్లుగా ఉంది. ఆయన మంత్రి కావడానికి నేను ఎంతో ప్రయత్నం చేశా. ప్రశాంత్రెడ్డి, జీవన్రెడ్డి, బాజిరెడ్డి, ఆనాటి బోధన్ ఎమ్మెల్యేను గెలిపించడానికి ఎంతో కష్టపడ్డాను. అయితే వారందరూ నన్ను పరాజితురాలిని చేశారు. నేను ఏం తప్పు చేశానని తిహాడ్ జైలులో పెట్టారు? నిజామాబాద్ జిల్లా కోడలిగా ఉద్యమం చేసిన నన్ను నాలుగేళ్లు ఈడీ, సీబీఐ వేధింపులకు గురిచేశాయి. చివరకు నేను ఏ తప్పు చేయలేదని తేలింది. నన్ను ఎందుకోసం పార్టీ నుంచి బహిష్కరించారు? తెలంగాణ రక్షణ నేన.. పదవుల కోసం పెట్టిన పార్టీ కాదు. కన్నీళ్లు పెట్టుకున్నానని నేను పిరికిదాన్ని అనుకోవద్దు అని కవిత చెప్పారు. ఈ గడ్డ బిడ్డగా ఇక్కడ మిమ్ములను చూడగానే భావోద్వేగంతో కన్నీళ్లు ఆగడం లేదన్నారు. కేసీఆర్ పెద్ద కొడుకుగా ప్రశాంత్ రెడ్డి చెప్పుకుంటారని.. కానీ, మహాభారతంలో శకుని వంటి వ్యక్తి ఆయనని మండిపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో కొత్త శక్తి రావాల్సిందేనని అన్నారు.నిజామాబాద్ జిల్లాలో తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. 'నిజామాబాద్ కోడలిగా ఇక్కడ పని చేశా. నాకు మళ్లీ ఒక అవకాశం ఇవ్వండి. మీరే నా ధైర్యం' అని కవిత అన్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే తాను ఎక్కడికైనా, ఏ పార్టీలోకైనా వెళ్లగలనని, కానీ ప్రజల కోసం పనిచేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లో ఉన్నానని చెప్పారు. ఈ సందర్భంగా తనపై నమోదైన కేసులను ప్రస్తావిస్తూ కవిత భావోద్వేగానికి గురయ్యారు. ఎన్ని కేసులు పెట్టినా నేను తప్పు చేయలేదనే చెప్పా. నన్ను తీహార్ జైలులో ఎందుకు పెట్టారు?" అని కవిత ప్రశ్నించారు. తాను కష్టాల్లో ఉన్నప్పుడు కనికరం చూపకుండా పార్టీ నుంచి వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాయితీగా ఉన్నాను కాబట్టే బాధతో కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు. తనను పిరికిదాన్ని అనుకోవద్దని హెచ్చరించారు. జైలులో ఉన్న సమయంలో తన అత్తగారు అండగా నిలిచారని కవిత గుర్తు చేసుకున్నారు. మరోవైపు. కాళేశ్వరం ప్రాజెక్టుపైనా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా నిజామాబాద్ జిల్లాలో ఒక్క ఎకరానికీ నీరు అందలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి జరిగిందని, అప్పటి ఎమ్మెల్యేల ఆస్తులు పదేళ్లలో భారీగా పెరిగాయని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలోచేసిందేమీ లేదని కవిత ధ్వజమెత్తారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం నిద్రపోతోందని వ్యాఖ్యానించారు. నిజామాబాద్ జిల్లాలోని ఐదు స్థానాల్లో తెలంగాణ రక్షణ సేన విజయం సాధిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. రాష్ట్రానికి రూ.2లక్షల కోట్ల ఆదాయం వస్తోందని, అందులో రూ. లక్ష కోట్లు కేటాయిస్తే ఉచిత విద్య, వైద్యం అమలు చేయవచ్చని అన్నారు. సామాజిక న్యాయం జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తమ కార్యకర్తలను బెదిరించే రోజులు పోయాయని కవిత చెప్పుకొచ్చారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని మాజీ మంత్రి కేటీఆర్ స్నేహితుడైన కోరుట్ల ఎమ్మెల్యే కొనుగోలు చేసేందుకు ప్రయత్ని స్తున్నారని కవిత ఆరోపించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్పైనా విమర్శలు గుప్పించారు. మాధవనగర్ రైల్వే బ్రిడ్జిని ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. అర్వింద్ కాంగ్రెస్లో చేరేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై అధికార, ప్రతిపక్ష పార్టీలు విఫలమవు తున్నాయని అన్నారు. తెలంగాణ రాజకీయాల్లో కొత్త శక్తికి ప్రజలు అవకాశం ఇవ్వాలని కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు.

# దళితులపై వివక్షత ఎందుకు...

## చట్టాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి...



**కొలిమిగుండ్ల 31:** కొలిమిగుండ్ల మండలం బెలుంగుహల ఆవరణలో ఉన్న గెస్ట్ హౌస్ లో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండువీరయ్య మాదిగ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో దళితుల పట్ల ఎందుకు వివక్షత చూపిస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడైనా దళితుల పట్ల వివక్షత లేకుండా చూడాలని ప్రభుత్వం చట్టాలను ఏర్పాటు చేసింది. ఈ చట్టాలపై గ్రామాలలో ఉన్న ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. గ్రామ సర్పంచ్ నుండి మొదలుకొని రాష్ట్రపతి వరకు దళితుల పట్ల వివక్షత చూపిస్తున్నారని దండు వీరయ్య మాదిగ పేర్కొన్నారు. ఈనెల 11న విజయవాడలో జరిగే బహిరంగ సభకు మాదిగ పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, బాల కంబయ్య, బాల ఓబులేసు, ఓబయ్య, సిద్ధయ్య, నరసింహులు, పెద్దయ్య, నాగాంజనేయులు ఇంకా తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జననినాదం
మంగళవారం 01 సెప్టెంబరు 2026

# విముక్త జాతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**విద్య, వైద్యం, ఉపాధిపై దృష్టి : కలెక్టర్ కె.హరిత**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 31:** జిల్లాలో విముక్త జాతుల ప్రజల సంక్షేమం, విద్య, వైద్యం, అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ కె.హరిత తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విముక్త జాతుల దినోత్సవ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దానరి వేణుతో కలిసి ఆవె హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విముక్త జాతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందన్నారు. వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహ వసతి కల్పించడంతో పాటు పిల్లల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థికి విద్య, యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే దిశగా సమష్టిగా కృషి చేయాలని సూచించారు. సాంప్రదాయ కళలకు గుర్తింపుబ్రిటిష్ పాలనలో విముక్త జాతుల వారిని క్రిమినల్ ట్రైబ్స్ చట్టం కింద నిర్బంధించారని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం ఆ చట్టాన్ని రద్దు చేసి డీ-నోటిఫైడ్ ట్రైబ్స్‌గా గుర్తించడం జరిగిందన్నారు. విముక్త జాతుల సాంప్రదాయ వృత్తులు, కళలు, జానపద ప్రదర్శనలు, జీవన విధానాలు తెలంగాణ సంస్కృతికి విలువైన సంపద అని పేర్కొన్నారు. సమాజానికి వారు అందించిన సేవలు, మన సంస్కృతిని సజీవంగా ఉంచడంలో వారి పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. విముక్త జాతుల సాంప్రదాయ కళలు, వృత్తులు, జానపద సంస్కృతిని పరిరక్షించేందుకు కృషి చేయాలని, సమాజంలోని అన్ని వర్గాలతో సమానంగా జీవించేలా వారి హక్కులను కాపాడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నదీమ్, గిరిజన సంక్షేమ అధికారి అంబాజీ, విముక్త జాతుల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం హాజరు ఉండేలా చర్యలు

**విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి**

**కలెక్టర్ కె.హరిత**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 31:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థుల హాజరును 100 శాతానికి పెంచడంతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అధికారులు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారితో కలిసి మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు 100 శాతం ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. తక్కువ విద్యార్థుల హాజరు నమోదవుతున్న పాఠశాలలను అధికారులు ప్రత్యేకంగా సందర్శించి, తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలుక్రమం తప్పకుండా పాఠశాలలకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 627 పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. 1 నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా 2వ తరగతి విద్యార్థులకు ప్రాథమిక దశలోనే తెలుగు, ఇంగ్లిష్, గణితంపై పట్టు సాధించేలా నాణ్యమైన బోధన అందించాలన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ తరగతులు కూడా నిర్వహించాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను క్రమం తప్పకుండా సందర్శించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అందుతున్న బోధన, వారి పఠన సామర్థ్యాన్ని పరిశీలించి, అవసరమైన సూచనలు ఉపాధ్యాయులకు అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెరిగేలా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చాలని స్పష్టం చేశారు. సమీక్షలో అకాడమిక్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు శ్రీనివాస్,అబిద్ అలీ, మండలవిద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,సీఆర్‌పీలు పాల్గొన్నారు.

# రీ-సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 31:** జిల్లాలో భూ రీ-సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, సర్వే ల్యాండ్ రికార్డ్ ఎ.డి. శ్రీనివాస్ లతో కలిసి రెవెన్యూ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టంను తీసుకువచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని , భూ సమస్యల శాశ్వత పరిష్కారంలో భాగంగా రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 11 నాన్ కడస్టల్ గ్రామాలు, 70 కడస్టల్ గ్రామాలు మొత్తంగా 81 గ్రామాలు రీ -సర్వేకు ఎంపిక కావడం జరిగిందని, తెలంగాణ సర్వే ఉ బౌండరీ చట్టం ప్రకారం రీ -సర్వే నిర్వహించడం జరుగుతుందని, చట్టం గురించి అవగాహన కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అమలు చేయాలని తెలిపారు. గ్రామసభల ద్వారా పట్టదారులకు సమాచారం అందించాలని, మొదట గ్రామసభ నిర్వహించి సంబంధిత ప్రజలకు సమాచారం అందించి గ్రామ సరిహద్దును నిర్ణయించాలని, గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, అటవీ సంబంధిత భూములను సాధారణ సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, జి.పి.ఓ.ల ఆధ్వర్యంలో గుర్తించాలని తెలిపారు. తదుపరి సర్వే బృందంతో పాటు రెవెన్యూ బృందాలు ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం, సర్వే సమయంలో ఖచ్చితంగా ఫీల్డ్ రిజిస్టర్ నిర్వహించాలని, సంబంధిత జిపిఓలు అందుబాటులో ఉ ఒడి వివరాలను రికార్డు చేయడం ద్వారా క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కరణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతి బృందం లక్ష్యానికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకొని సర్వే పనులను పూర్తి చేయాలని తెలిపారు. రీ సర్వే సమయంలో ఫీల్డ్ రిజిస్టర్, కో రిలేషన్ స్టేట్మెంట్, ల్యాండ్ రిజిస్టర్ లను నిర్వహించాలని, సర్వే, కొ-రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీతో పాటు నోటీసుల జారీ ప్రక్రియను ఏకకాలంలో చేపట్టాలని, రైతులకు నోటీసులు సకాలంలో అందజేయాలని, రీ-సర్వే ప్రక్రియపై రైతులలో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల హద్దుల నిర్ధారణకు సంబంధించిన సమాచారం సర్పంచ్ లు, రైతులకు అందించాలని, రీ-సర్వే ప్రక్రియలో ప్రజల సహకారం తీసుకుని పారదర్శకంగా పనులను పూర్తి చేయాలని తెలిపారు. రీ-సర్వేకు సంబంధించి నిర్ణీత ప్రొఫార్మాలో ఫారాలు అందుబాటులో ఉన్నాయని, నిబంధనల ప్రకారం సక్రమంగా పూర్తి చేసి రికార్డులను సిద్ధం చేయాలని సూచించారు. రీ-సర్వే పనులపై తహసిల్దార్లు ప్రత్యేక చొరవ చూపి క్షేత్రస్థాయిలో పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. జి.పి.ఓ.లు భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి, రీ-సర్వేకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో తహసిల్దార్ కార్యాలయాలలో సీలింగ్ డిక్లరేషన్‌ను పరిశీలించి, నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. భూభారతి దరఖాస్తులలో భూమి విస్తీర్ణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డులతో సరిపోల్చిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనమలిస్ జాబితాలో నోటీసులు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిరునామా మార్పు, డబుల్ ఎపిక్ కార్డు, మరణించిన వారి వివరాల తొలగింపు ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా భౌ సాఠే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**అణగారిన వర్గాల గొంతుకగా అన్నా బావుసాఠే,**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి ఆగస్టు 31:**అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అన్నా భౌ సాఠే ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అన్నా భౌ సాఠే 106వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అన్నా భౌ సాఠే కేవలం రచయిత, కవి మాత్రమే కాకుండా సామాజిక చైతన్యవేత్త, ప్రజా కళాకారుడు, ఉద్యమకారుడుగా ప్రజల జీవితాలను తన రచనల్లో ప్రతిబింబించారని అన్నారు. పేదరికం, సామాజిక అసమానతలు, వివక్ష, కష్టజీవుల సమస్యలను తన సాహిత్యం ద్వారా ప్రజల ముందుకు తీసుకువచ్చారని తెలిపారు. ఆయన పాటలు, కథలు, నవలలు, జానపద కళారూపాల ద్వారా సామాన్య ప్రజల్లో చైతన్యం నింపారని పేర్కొన్నారు. ముఖ్యంగా కార్మికులు, దళితులు, అణగారిన వర్గాల సమస్యలను తన రచనల్లో బలంగా వినిపించారని గుర్తు చేశారు. అన్నా భౌ సాఠే జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, సామాజిక సమానత్వం, విద్య, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సమాజంలో కొనసాగుతున్న వివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. అన్నా భౌ సాఠే ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆనంద్ రావ్, ఉప సర్పంచ్ వాగ్మారె శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ సుజాహిత్ ఖాన్,మాజీ ఎంపిటిసి గోగర్ల రాజయ్య, సకల్ మతాంగ్ సమన్వయ్ జిల్లా చంద్రాపూర్ జిల్లా అధ్యక్షులు అంకూస్ గోతాలే, దళిత రత్న గ్రహీత నర్సింగ్ మోరే,బాలాజీ కాంబ్లె, సంభాజీ డగే, భీం షాహిర్,గైక్వాడ్ దేవిదాస్, గైక్వాడ్ రాంచందర్, అడ్డేసర ఉప సర్పంచ్ దాసరే అకాష్,పోర్ల వెంకటేష్, సాగర్,గైక్వాడ్ నిఖిల్,రాజేందర్, అంకుస్ కాలనీ ప్రజలు, అన్నా భౌ సాఠే అభిమానులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు సమష్టి కృషి

**జిల్లా సంక్షేమ అధికారి స్వరూపారాణి**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 31:** బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో అంకితభావంతో పనిచేయాలని జిల్లా సంక్షేమ అధికారి స్వరూపారాణి అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సోమవారం ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన బాల్య వివాహాల నిర్మూలన అవగాహన పోస్టర్‌ను ఆమె జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. వీటి నివారణ ఒక్క శాఖ బాధ్యత కాదని, మహిళా, శిశు సంక్షేమం, బాలల సంరక్షణ, పోలీసు, విద్య, ఐసీడీఎస్ శాఖలతో పాటు స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు.

**గ్రామస్థాయి నుంచే అవగాహన**

పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామసభలు, మహిళా, యువజన సంఘాల ద్వారా బాల్య వివాహాల దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. 18 ఏళ్లు నిండని బాలికలకు వివాహం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని కోరారు. ముందస్తు గుర్తింపు కీలకండీసీపీఓ మహేష్ మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణలో ముందస్తుగా గుర్తించడం, సమాజ భాగస్వామ్యం, నిరంతర అవగాహన కార్యక్రమాలు కీలకమన్నారు. ప్రమాదంలో ఉన్న బాలికలకు రక్షణ, కౌన్సెలింగ్, విద్య, పునరావాస సహాయాన్ని సంబంధిత శాఖల సమన్వయంతో అందిస్తామని తెలిపారు. బాలికల విద్య, సాధికారతకు కుటుంబాలు, సమాజం ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డీసీపీయూ కౌన్సిలర్ చంద్రశేఖర్, ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ బండి సంతోష్‌కుమార్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 31:** జిల్లాలో గ్రామపంచాయతీలు లేని గ్రామాల్లో చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్‌తో కలిసి మండల సర్వేయర్లతో రీ సర్వే పురోగతిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వేను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించి, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భవిష్యత్తులో రైతుల మధ్య భూ వివాదాలకు తావులేకుండా సర్వేలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని తెలిపారు. డీజీపీఎస్, రోవర్స్ వంటి పరికరాలను ఉపయోగించడంతో పాటు లైసెన్సుడ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సర్వే నిర్వహించడానికి ఒక రోజు ముందుగానే రైతులకు సమాచారం అందించి, వారి సమక్షంలోనే సర్వే ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. రీ సర్వే ఉద్దేశం, ప్రయోజనాలను రైతులకు వివరించి, వారి సహకారంతో ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ వినయ్‌కుమార్, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# గ్రామస్తులే రోడ్డును శుభ్రం చేసుకున్నారు

**పాముల బెడదతో ఏకమై పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగింపు**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి ఆగస్టు 31:** గ్రామానికి వెళ్లే రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి, చెత్తాచెదారం పేరుకుపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాంగ్వి జీపీ పరిధిలోని రావుజీగూడ గ్రామం వద్ద రహదారి పొడవునా పిచ్చిమొక్కలు పెరగడంతో విషకీటకాలు, పాములు సంచరిస్తున్నాయి. ముఖ్యంగా పాముల బెడద ఎక్కువ కావడంతో గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు ఏకమై శ్రమదానం చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించడంతో పాటు పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. రహదారి పరిసరాలను పరిశుభ్రంగా మార్చుకున్నారు. అధికారులు స్పందించి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వెంట క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టి, పిచ్చిమొక్కలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ పటేల్ కొట్నాక బారిక్ రావు, కొట్నాక మల్కు, శాంరావు యాదవ్ రావు కుర్సెంగ రాజేష్ ముకుంద్ రావు పాల్గొన్నారు



# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ కె.హరిత






**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 31:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దానరి వేణుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.కాగజ్‌నగర్‌కు చెందిన సూర పరమేశ్వర్‌రావు బోరిగం గ్రామ శివారులో తన పేరిట ఉన్న పట్టా భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరారు. కౌటాల మండలం మొగడ్‌దగడ్‌కు చెందిన షాలు తామి పాటేదార్ తనకు 80 శాతం దివ్యాంగత్వం ఉన్నందున పింఛన్ మంజూరు చేయాలని అర్జీ అందజేశారు. లింగాపూర్ మండలం పిట్టతాండాకు చెందిన బోడ బాపూరావు డీఎంఎఫ్‌టీ నిధులతో గ్రామంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు చేయాలని కోరారు.కౌటాల మండలం తలోడికి చెందిన టేకం శ్రీశైలం ఉపాధి కోసం మీ-సేవ కేంద్రం మంజూరు చేయాలని కోరగా, దహేగాం మండలం చంద్రపల్లికి చెందిన బద్ది శంకర్ సదరం ధ్రువపత్రం ఇప్పించి పింఛన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. కెరమెరి మండలం పరందోలి గ్రామానికి చెందిన రాథోడ్ పుష్పలత ఘాట్ సెక్షన్‌లో చేపట్టిన గ్రావెల్ పనులకు బిల్లులు మంజూరు చేయాలని కోరారు. బెజ్జూర్ మండలం పోతేపల్లికి చెందిన నాయిని సుశీల తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు.తెలంగాణ వీరభద్రీయ కుల సంఘం ప్రతినిధులు జిల్లాలోని సంచార జాతులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పెండింగ్ లేకుండా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

**కెరమెరి.. లో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి కృషి**

ఎంపీడీవో అంజత్ పాషా

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు నిబంధనల మేరకు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఎంపీడీవో అంజత్ పాషా సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 33 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.వీటిలో అటవీ హక్కు పత్రాలకు సంబంధించి 23, ఇందిరమ్మ ఇళ్లకు 8, అంగన్వాడీ భవనానికి 1, రెవెన్యూ శాఖకు సంబంధించి 1 దరఖాస్తు ఉన్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా పర్యవేక్షణ చేపడతామన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, మండల విద్యాధికారి ఆడే ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**సిర్పూర్(యు) ప్రజావాణి 15 దరఖాస్తుల వచ్చిన్నట్లు ఎంపిడీవో రవిందర్ తెలిపారు.**

సిర్పూర్(యు) మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యలయంలోని సోమవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలోని 15 దరఖాస్తులు వచ్చిన్న అయాన తెలిపారు. ప్రజలు సమర్పించిన ఆర్జీలను పరిశీలించి సంబందితశాఖ అధికారులను సమస్వయం చెసుకుంటా సమస్యల పరిష్కరానికి కృషిచేస్తామన్నారు.

# కమ్యూనిటీ కాంటాక్ట్.. విస్తృత తనిఖీలు

**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి ఆగస్టు 31:** ఏఎస్పై హిరామన్ ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం మండల కేంద్రంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్పై నేతృత్వంలో పోలీసు సిబ్బంది గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ సుజాహిత్ ఖాన్, ఉప సర్పంచ్ వాగ్మారే శ్రీకాంత్, గిడ్డప్ప, బాపురావు, ఆకాష్, నిఖిల్ తదితరులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్

**జననినాదం,సిర్పూర్(యు) 31:** మండలంలోని గ్రామాల సమగ్రాభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్‌రావు అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## మందమర్రి మార్కెట్ వ్యాపార సముదాయాల

# ముందు నాలాల కబ్జాను నియంత్రించండి

**- నోడల్ ఆఫీసర్ ఎన్ రాజేశ్వర్కి వినతి పత్రం**

**- బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 31:** మందమర్రి మార్కెట్ వ్యాపార సముదాయాల ముందుగల నాళాలను కబ్జా చేసి దానిపై షెడ్లు నిర్మాణం చేసి కరెంటు తీగలతో ప్రమాదం పొంచి ఉన్న ప్రజారావనకు ఇబ్బంది కలిగిస్తున్న ఇటువంటి నిర్మాణాలను వెంటనే నియంత్రించాలని మందమర్రి నోడల్ అధికారి ఎన్ రాజేశ్వర్ గారికి వినతిపత్రం సమర్పించారు. బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గతంలో పలుమార్లు మందమర్రి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులకు విద్యుత్ అధికారులకు ఇట్టి విషయమై పలుమార్లు వినతి పత్రం సమర్పించినప్పటికీ నోటీసులు ఇచ్చినట్టే ఇచ్చి వాటిని చెత్తబుట్టలో పడేశారన్నారు. ఇప్పటికైనా ప్రజా రవాణాకు ప్రజా ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నందున వాటిని వెంటనే తొలగించాలని కోరమన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్, మందమర్రి మండలం అధ్యక్షులు వీణ. రహీం బాబా తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

## గ్రంథాలయ చైర్మన్ అనిల్

**జననినాదం,సిర్పూర్(యు) 31:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆయనను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆత్రం శంకరరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పి.గణపతిరావు, నెట్నూర్ సర్పంచ్ ఎం.లక్ష్మణరావు, మహగావ్ సర్పంచ్ జానరావు, రాఘాపూర్ సర్పంచ్ లక్ష్మీభీర్ష, సీతగొంది సర్పంచ్ బాపూజీ, పాములవాడ సర్పంచ్ అంభరావు, సిర్పూర్(యు) ఉపసర్పంచ్ రామారావు, డీసీసీ సభ్యుడు పి.ప్రకాశ్, ఏఎంసీ డైరెక్టర్ లచ్చన్న, మాజీ ఎంపీపీ దౌలత్‌రావు, సీనియర్ నాయకులు ఆత్రం నాగోరావు, దేవీదాస్, అరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# సిర్పూర్(యు) ప్రాథమిక పాఠశాలలో జిల్లా అకాడమిక్ ప్యానెల్ తనీఖీ

## 100శాతం అభ్యాసన సామర్థ్యాలు సాధించాలి

**జననినాదం,సిర్పూర్(యు)31:** ప్రస్తుత విద్యా సంవత్సరంలో 100శాతానికి పైగా విద్యార్థులు నిర్దేశిత అభ్యాసన సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలని జిల్లా అకాడమిక్ ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ బృందం--3 నాయకుడు, పీఎస్ హెచ్‌ఎం టేకం భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, తెలుగు మీడియం పాఠశాలలను బృందం తనిఖీ చేసింది. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, బోధనా పద్ధతులు, అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల స్థాయిని తెలుసుకునేందుకు స్పాట్ అసెస్‌మెంట్ నిర్వహించారు. అభ్యాసనలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. విద్యార్థుల అభ్యాసన ఫలితాలను మెరుగుపరిచేలా బోధనలో అవసరమైన మార్పులు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు దోరువ నిరంజన్‌కుమార్ యాదవ్, కైలాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆత్రం దత్తు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తిర్యాణి ఎం ఆర్ పి ఎస్ కమిటీ ఏకగ్రీవం

## మండల అధ్యక్షుడిగా పుల్లూరి శ్యామ్

**జననినాదం,తిర్యాణి 31:** పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇన్‌చార్జి గుండా థామస్ ఆధ్వర్యంలో తిర్యాణి మండల ఎం ఆర్ పి ఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పుల్లూరి శ్యామ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేర్ల ఎల్లయ్య, అధికార ప్రతినిధిగా దేవునూరి నరసయ్యను ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా చిలుక లక్ష్మణ్, అయిల్ల మల్లేష్, కుశ్నపల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శులుగా మాల్యాల అరవింద్, గొడిసెల సాయిరాజ్, పులి వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా జూల విజయ్, సభ్యులుగా కుశ్నపల్లి చిరంజీవి, ఇప్ప లింగయ్య, వేల్పుల రాజశేఖర్, కరిగంటి రమేష్, వద్లూరి తిరుపతి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గద్దల మొగిలి, మెరుగు వెంకటేష్, కరుగంటి బాపన్న, మల్యాల అశోక్ పాల్గొన్నారు.



# అటవీ పరిధిలో రోడ్ల వివరాలు ఇవ్వాలి

## ప్రజావాణిలో జేఏసీ వినతి

**జననినాదం, తిర్యాణి 31:** మండలంలోని అటవీ ప్రాంత గ్రామాల పరిధిలో ఉన్న రహదారులకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించాలని అఖిలపక్ష జేఏసీ కమిటీ సభ్యులు కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేష్ కి వినతిపత్రం అందజేశారు. మండలంలోని ట్రింక్‌లైన్, గుండాల, మంగి, గోపెరా తదితర అటవీ ప్రాంత గ్రామాల్లో ఉన్న రహదారుల్లో అటవీశాఖ పరిధిలో ఎన్ని కిలోమీటర్లు ఉన్నాయో వివరాలు ఇవ్వాలని కోరారు. రహదారుల అభివృద్ధికి సంబంధించి అటవీశాఖ పరిధి, అనుమతులు తదితర అంశాలపై స్పష్టత ఇవ్వాలన్నారు. మండలంలో రోడ్ల వ్యవస్థను మెరుగుపర్చేందుకు కుల, రాజకీయ భేదాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని జేఏసీ సభ్యులు పేర్కొన్నారు.




అటవీ ప్రాంత గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రహదారుల అభివృద్ధికి అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష జేఏసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 31:** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి వి.చందయ్య తో కలిసి కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, సి. ఆర్.పి. లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, తల్లితండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థలపై నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలలో చేరుస్తున్నారని తెలిపారు. జిల్లాలో సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రతి రోజు అల్పాహారం అందించడంతో ప్రభుత్వ పాఠశాలలలో హాజరు శాతం తప్పకుండా పెరుగుతుందని తెలిపారు. పిల్లలు అభ్యాసన సామర్థ్యం పెంచే బాధ్యత విద్యాధికారులు, ఉపాధ్యాయులదే అని, త్వరలో జిల్లాలో విద్యార్థుల హాజరు, నేర్చుకునే సామర్థ్యం తదితర అంశాలతో యాప్ ఏర్పాటు చేసి వారాంతపు నివేదికలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మల్టీ గ్రేడ్/ మల్టీ లెవెల్ టీచింగ్ అమలు చేయాలని,మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తరచూ పాఠశాలను సందర్శించి విద్యార్థుల పోటీతత్వం ఆధారంగా, తరగతుల విభజన, సీటింగ్ పొజిషన్ సక్రమంగా చేయాలని తెలిపారు. పాఠశాల సందర్శన సమయంలో విద్యార్థులతో మాట్లాడాలని, సంబంధిత ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, సరైన టీచింగ్- లర్నింగ్ మెటీరియల్ ద్వారా ఎఫ్.ఎల్.ఎన్. శాతాన్ని పెంపొందించాలని తెలిపారు. విద్యార్థులను నిశితంగా పరిశీలించడం, ఉపాధ్యాయులతో విద్యార్థులు సామర్థ్యాల గురించి సమీక్షించడం, తరగతుల ప్రణాళిక పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. సంబంధిత కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పై అవగాహన కలిగి ఉండాలని, పాఠశాలలను తరచూ సందర్శించాలని తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని, అవసరం మేరకు వసతులు కల్పించడం జరుగుతుందని, విద్యార్థుల పఠన శక్తిని వృద్ధి చేసి నేర్చుకునే సామర్థ్యం పెంపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యం

**- ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**



బెల్లంపల్లి మండలంలోని చాకపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర భూ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ సర్వే మరియు సరిహద్దుల చట్టం--1923లోని సెక్షన్ 5, 6(1) ప్రకారం చాకపల్లి గ్రామంలోని అన్ని భూములను రీ-సర్వే చేయడానికి చేపడుతున్న ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ పాల్గొని రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ చాకపల్లి గ్రామంలో సమగ్ర భూ సర్వే ద్వారా భూముల హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలు స్పష్టంగా నమోదు అవుతాయి. భూ రికార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి రైతులకు భవిష్యత్తులో



ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి రైతు ఈ రీ-సర్వే ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి. అధికారులు గ్రామస్థులకు పూర్తి అవగాహన కల్పిస్తూ, సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి. రైతుల భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుంది" అని ఎమ్మెల్యే గారు తెలిపారు. రైతుల భూములకు సంబంధించిన హక్కులు, సరిహద్దులు స్పష్టంగా ఉండేలా సమగ్ర సర్వేను పూర్తి చేయాలని ఎమ్మెల్యే గారు అధికారులను సూచించారు. రైతులు తమ భూములకు సంబంధించిన అవసరమైన పత్రాలతో అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, స్థానిక సర్పంచ్ జంబి మౌనిక నరేష్, రైతులు, రెవెన్యూ అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**ఐడీఓసీలో 162 దరఖాస్తులు**



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబరు 31:** ప్రజావాణిలో ప్రజలు సమర్పించే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) లోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 162 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 04 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 04 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

**మండలాల్లో స్వీకరణ..**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓలు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలాల వారీగా దరఖాస్తులు వివరాలు.. బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 07, చందుర్తి మండలం 0, ఇల్లంతకుంట మండలం 08, గంభీరావుపేట మండలం 10, కోనరావుపేట మండలం 08, ముస్తాబాద్ మండలం 20, రుద్రంగి మండలం 0, తంగళ్లపల్లి మండలం 12, వీర్నపల్లి మండలం 07, వేములవాడ అర్బన్ మండలం 06, వేములవాడ రూరల్ మండలం 04, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి 08 చొప్పున వచ్చాయి. ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాల్లో విద్యుత్ లైన్లకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

**డీఎఫ్ఓ బాలమణి**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 31:** అటవీ ప్రాంతాల్లో కొత్తగా విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసే ముందు సంబంధిత శాఖల నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని జిల్లా అటవీ అధికారి సి. హెచ్. బాలమణి ఐఎఫ్ఎస్ సూచించారు. వన్యప్రాణులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయ ఆవరణలోని ఈఈసీ సమావేశ మందిరంలో సోమవారం విద్యుత్, అటవీశాఖ అధికారులతో డీఎఫ్ఓ సమావేశం నిర్వహించారు. జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఉత్తం జాడే, కాగజ్‌నగర్ ఎఫ్‌డీఓ భార్గవ్‌కుమార్ ఐఎఫ్ఎస్‌తో కలిసి పలు అంశాలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ జిల్లాలోని పలు అటవీ ప్రాంతాల్లో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్లు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. వాటికి అవసరమైన అనుమతుల కోసం సంబంధిత ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిధిలోని అటవీ ప్రాంతాలు కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో ఉన్నందున అటవీశాఖ అనుమతులు లేకుండా కొత్త విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. అటవీ ప్రాంతాల్లోని విద్యుత్ లైన్లకు రబ్బర్ ఇన్సులేటెడ్ కవర్లు, ప్రత్యేక రక్షణ తొడుగులు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ లైన్ల కారణంగా వన్యప్రాణులకు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. రక్షణ తొడుగులు ఏర్పాటు చేస్తున్నాం. ఎస్ఈ ఉత్తం జాడే మాట్లాడుతూ అటవీ ప్రాంతాల గుండా వెళ్లే విద్యుత్ లైన్లకు ప్రత్యేక రక్షణ తొడుగులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అటవీశాఖతో సమన్వయం చేసుకుంటూ వన్యప్రాణుల సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లాలోని 11 రేంజ్ కార్యాలయాల అటవీ అధికారులు, విద్యుత్ శాఖ ఏఈలు, డిప్యూటీ రేంజ్ అధికారులు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అనుసంధానానికి మహర్దశ...

**ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు**
**బొందిమడుగుల - బొంతరాల మధ్య తారు రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కేఈ శాంబాబు.**



**తుగ్గలి31:** పత్తికొండ నియోజకవర్గం నందు తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామం నుండి బొంతరాల గ్రామం వరకు 2.76 కిలోమీటర్ల పొడవున రూ 1.32 లక్షల వ్యయంతో నిర్మించనున్న తారు రోడ్డు పనులకు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు సోమవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించడానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామ టిడిపి నాయకులు ప్రతాప్ యాదవ్, మోహన్ లు ఘనంగా స్వాగతం పలికి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల రెండు గ్రామాల ప్రజలకు, ముఖ్యంగా రైతులకు రవాణా సౌకర్యం ఎంతో మెరుగుపడుతుందని తెలిపారు. నాణ్యతతో, నిర్ణీత గడువులోపు రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆయన ఆదేశించారు. గ్రామాల మధ్య అనుసంధానం పెరగడంతో పాటు ప్రజల దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభించినట్లయిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్డిఇ శేషయ్య, మారెళ్ళ సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర గిరిజన సలహా మండలి వెంకటపతి, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ రామారావు, మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఇరు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బంద్ మాటేంటి.. లోపలికి పంపుడేంటి..?

**చింతలమధార జలపాతంలో ఇష్టారాజ్యం..**
**గార్డులు లేకుండానే పర్యాటకులకు అనుమతి**



**జననినాదం,తిర్యాణి 31:** చింతలమధార జలపాతం బంద్ అని ప్రకటించినా.. అక్కడ మాత్రం నిబంధనలకు తూట్లు పడుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫారెస్ట్ సిబ్బంది, గార్డులు కనీసం కనిపించకపోయినా పర్యాటకులను ఇష్టానుసారంగా లోపలికి పంపుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. తాము అధికారుల అనుమతితోనే వచ్చామని పర్యాటకులు చెబుతుండటం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. జలపాతం లోపలికి వెళ్లిన పర్యాటకులు పైభాగం నుంచి ప్రమాదకరంగా కిందికి దిగుతున్నా అడ్డుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు అంటున్నారు. వర్షాకాలంలో నీటి ప్రవాహం ఎప్పుడు పెరుగుతుందో తెలియని పరిస్థితుల్లో ఎలాంటి భద్రతా చర్యలు లేకుండా పర్యాటకులను అనుమతించడం ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడమేనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జలపాతం బంద్ అయితే పర్యాటకులను ఎందుకు అనుమతిస్తున్నారో అటవీశాఖ అధికారులు స్పష్టం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి పర్యాటకుల రాకపోకలను నియంత్రించడంతో పాటు భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# కోడి పందాల ఆటలో ఏడుగురి అరెస్టు



**జననినాదం,మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు31:** గత రెండు రోజుల క్రితం సాయంత్రం చెన్నూర్ మండలం వెంకంపేట గ్రామ శివారులో కోడిపందాలు ఆడుచు పోలీసులకు పట్టుబడిన 7 గురు వ్యక్తులను అరెస్ట్ చేసి తదుపరి 1 సంవత్సరం సత్ప్రవర్తన నిమిత్తం చెన్నూర్ తహసీల్దార్ ముందు బైండోవర్ చేయనైనది. అనంతరం తహసీల్దార్ 2 లక్షల సొంత పూచికత్తు పై సంతకాలు తీసుకొని ఇట్టి కేసులో పారిపోయిన మిగతా వారిని పట్టుకొనుటకొరకు పోలీసు బృందాలను నియమించినట్లు చెన్నూర్ పట్టణ సీఐ తెలిపారు. ఇకపై చెన్నూర్ మండల పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, పేకాట, కోడిపందాలు ఆడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడమేగాక వారిపై రౌడీ షీట్స్ నమోదు చేస్తామన్నారు.

# రైల్వే ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**




**నిజామాబాద్, ఆగస్టు 31:** రాష్ట్రంలో చేపట్టే రైల్వే ప్రాజెక్టుల కోసం అవసరమైన స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. రైల్వే లైన్ల విస్తరణ, డబ్లింగ్, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి ఆయా జిల్లాలలో చేపట్టాల్సి ఉన్న భూ సేకరణ ప్రక్రియ విషయమై సీ.ఎస్ సంజయ్ జాజు సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఎస్ ఆయా జిల్లాల వారీగా నిర్దేశిత రైల్వే ప్రాజెక్టుల కోసం అవసరమైన స్థల సేకరణకై ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి సంబంధిత కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలలో అనవసర జాప్యానికి తావు లేకుండా భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియకు సంబంధించి రైతులతో, భూ యజమానులతో సంప్రదింపులు జరుపుతూ, నష్టపరిహారం నిర్ణయంలో సానుకూల ధోరణిని అవలంభించాలని సూచించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి నిజామాబాద్ శివారులో బైపాస్ లైన్ కోసం భూసేకరణ ప్రక్రియ పురోగతిలో ఉందని కలెక్టర్ భవేష్ మిశ్రా సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. నిజామాబాద్ మీదుగా కొనసాగే ముత్కేడ్ - మేడ్చల్ డబ్లింగ్ పనులకు కూడా భూసేకరణలో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో పునాది అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం పెంపొందించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 31:** జిల్లాలోని ప్రాథమిక విద్యార్థులలో పునాది అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం నైపుణ్యాలను పెంపొందించేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. సోమవారం జిల్లాలో ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమాల అమలును పరిశీలించడంలో భాగంగా ఆసిఫాబాద్ మండలంలోని జనకాపూర్ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యసన స్థాయిలు, బోధనా--అభ్యసన ప్రక్రియలు, విద్యార్థుల ప్రగతి అంశాలు, విద్యార్థులు చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, సంఖ్యా పరిజ్ఞానం, ప్రాథమిక గణిత నైపుణ్యాలను పరిశీలించి విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా ఉపాధ్యాయులు అందిస్తున్న బోధన, విద్యార్థుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న అభ్యసన కార్యకలాపాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్. లక్ష్యాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వినూత్న బోధనా పద్ధతులు అవలంబించాలని తెలిపారు. రీడింగ్ కార్నర్, లైబ్రరీ వినియోగం, విద్యార్థుల్లో పఠన అలవాట్లను పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తన తరగతి స్థాయికి అనుగుణంగా చదవడం, చదివిన విషయాన్ని అర్థం చేసుకోవడం, స్పష్టంగా రాయడం, ప్రాథమిక సంఖ్యా పరిజ్ఞానం, గణిత నైపుణ్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల వ్యక్తిగత అభ్యసన స్థాయిలను గుర్తించి, అవసరమైన వారికి ప్రత్యేక శ్రద్ధతో బోధన అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో-ఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఉమ బాల, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ గౌష్ ఆలం



**కరీంనగర్, ఆగస్టు 31:** కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, స్వాధీనంలో ఉన్న వాహనాలు, రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. నమోదైన కేసుల వివరాలను ఎప్పటికప్పుడు సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయడంతో పాటు, సీసీటీఎన్ఎస్-2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్లు, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య తదితర సాంకేతిక అప్లికేషన్లను రోజువారీ విధుల్లో సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించాలని, సైబర్ నేరాల నియంత్రణతో పాటు విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రౌడీ, హిస్టరీ షీటర్లపై నిఘా పెంచడంతో పాటు ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ తనిఖీలో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ తిరుమల్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాల నియంత్రానికే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం దేవపూర్ ఎస్సై గంగారం



**జననినాదం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 31:** రాంపూర్ గ్రామంలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎస్ఐ మాట్లాడుతూఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం దేవాపూర్ ఎస్సై గంగారం దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 45 బైక్‌లను, 1ఆటో 2 ట్రాలీలు తనిఖీ చేసి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించారు సైబర్ మోసాలు సోషల్ మీడియా విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. మోస పూరితా ఫోన్కాల్స్, ఫిషింగ్ సందేశాలు, సోషల్ మీడియా మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి అని, మద్యం సేవించి వాహనలు నడపకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100/112 సేవలను వినియోగించాలని తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రజలందరూ భాగస్వాములు కావాలని, గంజాయి డ్రగ్స్ వినియోగం ఆరోగ్యానికి సమాజానికి హానికరమని వివరించారు. యువత ఈ అలవాట్లకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలను పోలీసులకు వెంటనే తెలియజేయాలని కోరారు. ప్రస్తుతం స్వీయరక్షణ నేరాల నియంత్రణకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని తెలిపారు. గ్రామాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాల్లో అలాగే ఇళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను తగ్గించవచ్చని, భద్రతను పెంచవచ్చని వివరించారు. పోలీసులు ప్రజల్లో భద్రతపై అవగాహన పెంపొందించడం నేరాలను నివారించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

### బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల వివిధ కారణాలతో

# బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



**జననినాదం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 31:** బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు భూపెల్లి రాజేశ్వర్ మాతృమూర్తి లీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే లీల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రొడ్డ శ్యామ్ శారద కుమారుడు యశ్వంత్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి యశ్వంత్ ని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా 28వ వార్డు కౌన్సిలర్ చిప్ప అర్చన మనోహర్ కుమారుడు శ్రీకర్ లోకేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో, వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే శ్రీకర్ లోకేష్ ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ, బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### లోక్ సభ ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# పై కక్షపూరిత ఎఫ్ఐఆర్‌ను తక్షణమేఉపసంహరించాలి

### సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం

### కొనసాగుతుంది బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



**జననినాదం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 31:** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై ఉత్తరాఖండ్‌లో దురుద్దేశపూర్వకంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. రాహుల్ గాంధీ ఎల్లప్పుడూ అణగారిన వర్గాలు, పేదబడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గొంతుకగా నిలిచే ప్రతిపక్ష నాయకుడిపై కక్షపూరితంగా కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఈ నేపథ్యంలో బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి మున్సిపాలిటీలోని అంబేద్కర్ చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం అన్యాయమని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేక, ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీని అణచివేసేందుకు కక్షపూరిత కేసులు పెట్టడం సరికాదని అన్నారు. రాహుల్ గాంధీ పై నమోదు చేసిన కక్షపూరిత ఎఫ్ఐఆర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఉత్తరాఖండ్‌లో కుల వివక్షకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు బీజేపీ ప్రభుత్వ విధానాలను గమనిస్తున్నారని, సామాజిక న్యాయానికి విరుద్ధంగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. దేశంలో ప్రతి పౌరుడికి గౌరవం, సమానత్వం, స్వేచ్ఛ, హక్కులు కల్పించడమే భారత రాజ్యాంగం లక్ష్యమని, రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే హితవు పలికారురాజ్యాంగానికి విరుద్ధంగా జరిగే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం కోసంసమానత్వం కోసం...
ప్రజల హక్కుల కోసం...రాజ్యాంగ పరిరక్షణ కోసంకాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్ బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ బాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుమల శంకర్ మాజీ పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1వ తేదీన జిల్లాకు ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జననినాదం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 31:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 1వ తేదీన జిల్లాకు ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డా. యోగితా రానా రానున్నారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం 10:30 గంటలకు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ./తహసిల్దార్లతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో స్వీకరించిన ఫిర్యాదులు, అభ్యంతరాలు, 1 నుండి 8 నమూనాలలో నియోజకవర్గం/ మండలాలకు చెందిన 9, 10, 11, 11ఎ ఫారములు, పూర్తి వివరాలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

# విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 31:** ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో ఏర్పాటుచేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, సింగరేణి సంస్థ అధికారులు బుద్ధ ప్రకాష్, రాధాకృష్ణ, హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు సత్య గౌర చంద్ర దాస, కాంతయ్య దాస, వ్యవసాయ కమిటీ చైర్మన్ భానేష్, కార్పొరేటర్లు చిలువేరు జ్యోతి, శేరు శ్రీలక్ష్మి లతో కలిసి ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం పద్మనాయక ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రవేశపెట్టి, విద్యార్థులకు అల్పాహారం అందించి ఏకాగ్రతతో విద్యను అభ్యసించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందని, ప్రీ ప్రైమరీ పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి సంస్థ 8 కోట్ల రూపాయల సి.ఎం.ఆర్. నిధులను అందించడం అభినందనీయమని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ విద్యా సంవత్సరం 7 శాతం విద్యార్థుల నమోదు పెరిగిందని, ప్రైవేట్ పాఠశాలల నుండి దాదాపు 4 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరారని, వచ్చే విద్యా సంవత్సరంలో మరింత పెంపొందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ కొడంగల్, మధిర, మంథని తరువాత మంచిర్యాలలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ కిచెన్ నిర్వహణ బాధ్యతలు చేపట్టి జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని 17 మండలాల పరిధిలో 691 ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 42 వేల 450 మంది విద్యార్థులకు, 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుతున్న 6 వేల 654 మంది విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అమలు భాగస్వామిగా వ్యవహరిస్తుండగా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా కిచెన్ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన సుమారు 12 వేల చదరపు అడుగుల షెడ్‌లో ఈ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించడం జరిగిందని, ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను అత్యున్నత స్థాయిలో నిర్వహించేందుకు ఫుడ్ ల్యాబ్, మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్, ఆర్.ఓ. వాటర్ ప్లాంట్, బాయిలర్ ప్లాంట్, సెంట్రల్ గ్యాస్ బ్యాంక్, ఆటోమేటిక్ వెజిటబుల్ వాషింగ్ అండ్ కటింగ్ యూనిట్ వంటి ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, జన్నారం, మందమర్రి, లక్సెట్టిపేట, దండేపల్లి, కాసిపేట, నెన్నెల, హాజీపూర్, నాస్పూర్, భీమారం మండలాలు, జగిత్యాల జిల్లాలోని వెల్లటూరు, ఎండపల్లి మండలాలు, పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి, అంతర్గాం, పాలకుర్తి మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. విద్యార్థులు ఉదయం పూట ఆకలితో పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు వెళ్లకుండా ఆరోగ్యకరమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం తీసుకుని ఉత్సాహంగా విద్యను అభ్యసించేలా చేయడం స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రాం ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల నమోదులో మంచిర్యాల రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచిందని ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కృషి చేస్తామని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు రాష్ట్రంలోని అత్యున్నతంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిపై దాదాపు 27 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని, ఈ చర్యలతో ప్రభుత్వ విద్యా సంస్థలపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని, జిల్లా కేంద్రంలో కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధి మాట్లాడుతూ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా ఈ ప్రాంతంలో దాదాపు 50 వేల మంది విద్యార్థులకు ప్రతి ఉదయం సకాలంలో వేడిగా అల్పాహారం అందించేందుకు అక్షయపాత్ర ఫౌండేషన్
తో కలిసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కిచెన్‌లో ఏర్పాటు చేసిన ఆటోమేటెడ్ స్టీమర్లతో గంటకు 5 వేల 400 ఇడ్లీలు, ఆటోమేటిక్ దోశ మెషీన్‌తో గంటకు 2 వేల దోశలు, ఆటోమేటిక్ పూరీ మెషీన్‌తో గంటకు 3 వేల పూరీలు, సాంబార్, కూరల తయారీ యూనిట్ల ద్వారా 2 గంటలలో 5 వేల మంది విద్యార్థులకు సరిపడా ఆహారం, రైస్ కుకింగ్ పరికరాల ద్వారా కేవలం 15 నిమిషాలలో 1 వేయి మందికి సరిపడా అన్నం తయారు చేసే సామర్థ్యం ఉందని తెలిపారు. అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులకు అల్పాహారం అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, ఏకాగ్రత, విద్యాభ్యాసంపై సానుకూల ప్రభావం చూపుతుందని తెలిపారు. రాష్ట్రంలో దాదాపుగా 4 లక్షల మంది విద్యార్థులకు అందించడం జరుగుతుందని, ఇందులో సుమారు 20 శాతం సింగరేణి సంస్థ నిధులతో సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించేందుకు ఫౌండేషన్ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని గోదావరి తీరంలో పుష్కర ఘాట్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు -2027లో భాగంగా జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో పుష్కర ఘాట్, గూడెం శ్రీసత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి, రహదారుల విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. టైర్ 2 లో లక్షెట్టిపేటలో పుష్కర ఘాట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని, ఏర్పాట్లకు అవసరమైన నిధులు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని పుష్కర ఘాట్ల వద్ద సుమారు 6 లక్షల మంది భక్తులకు అవసరమైన ఏర్పాట్లు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.. పుష్కర ఘాట్ల ఏర్పాటుకు గాను ప్రభుత్వం 1 వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ప్రజలకు అవసరమైన ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ఈరోజు మంచిర్యాల జిల్లాలో చారిత్రాత్మకమైన ఘట్టాలు చోటు చేసుకున్నాయని, ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం అందించేందుకు సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభించడం జరిగిందని, గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేసేందుకు భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాలలో రాష్ట్రంలో ప్రథమంగా శంకుస్థాపన చేయడం జరిగిందని, ఏర్పాట్లకు గాను 12 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, జిల్లాలోని మిగతా ఘాట్లకు 16 కోట్ల 70 లక్షల రూపాయలు, గూడెంలో పుష్కర ఘాట్ ఏర్పాటుకు 9 కోట్ల 50 లక్షల రూపాయలు, 58 కోట్ల రూపాయలతో గూడెంలోని శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం, మంచిర్యాలలోని శ్రీ విశ్వనాథ ఆలయం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు మూత్రశాలలు, బట్టలు మార్చుకునే గదులు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయడం జరుగుతుందని, దాదాపు 20 లక్షల నుండి 25 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీస్, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్, అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS**, and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460